


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 273 | 28 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8

# మహా కుంభమేళాకు 66.21 కోట్ల మంది భక్తులు..

రూ. 3 లక్షల కోట్లకు పైగా బిజినెస్!

జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళా

మహా శివరాత్రి సందర్భంగా నిన్నటితో ముగిసిన ఆధ్యాత్మిక కార్యక్రమం

త్రివేణి సంగమం వద్ద 66.21 కోట్ల భక్తులు పుణ్యస్నానం ఆచరించారన్న సీఎం యోగి

ముందు సుమారు 40 కోట్ల మంది భక్తులు..

దాదాపు రూ. 2 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతాయని అంచనా

దేశ విదేశాల నుంచి కుంభమేళాకు అపూర్వమైన స్పందన



## పోసాని భార్య కుసుమలతకు ఫోన్ చేసి పరామర్శించిన జగన్

పోసానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పిన వైసీపీ అధినేత

పొన్నవోలుతో పాటు పలువురు వైసీపీ నేతలను కోర్టు వద్దకు పంపించామని వెల్లడి



హైదరాబాద్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని నివాసంలో పోసానిని అరెస్ట్ చేసిన

2

## ఉగాదికి పట్టాలెక్కుతున్న పీ4 విధానం

పేదల సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమం

ఆగస్టు కల్లా 5 లక్షల కుటుంబాల ధృవీకరణ పూర్తి

అధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,

2



## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో స్కిల్‌బీ అవగాహన ఒప్పందం

స్కిల్‌బీ ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్ కు జర్మన్ భాషలో శిక్షణ

ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో ఉద్యోగాలు

బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు

మంగళగిరి

2



## ముగిసిన వల్లభనేని వంశీ 3 రోజుల కస్టడీ.. జైలుకి తరలింపు..!

కృష్ణలంక పీఎస్ లో వంశీని విచారించిన పోలీసులు

విచారణ అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వంశీకి వైద్య పరీక్షలు

వంశీతో పాటు లక్ష్మీపతి, శివరామకృష్ణను విచారించిన పోలీసులు



2

## అక్రమ నిర్మాణాలకు చెక్... ఏపీ ప్రభుత్వ కీలక మార్గదర్శకాలు

అమరావతి:

ఏపీలో అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి పురపాలక శాఖ ఇవాళ(గురువారం) కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలతో మార్గదర్శకాలు జారీ చేసినట్లు ప్రకటించారు. ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలని

2



## రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం దురదృష్టం: కిషన్ రెడ్డి

మెట్రో రెండో దశ ప్రాజెక్టును కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపణ

ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని కిషన్ రెడ్డి సవాల్

రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారు

తెలంగాణ

రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నారంటూ రేవంత్ రెడ్డి నిన్న ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును కేంద్ర కేబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు రేవంత్ రెడ్డి నిరూపించాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రిగా ఉ

2



# మహా కుంభమేళాకు 66.21 కోట్ల మంది భక్తులు..

ప్రయాగ్‌రాజ్

భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం.. ఏకంగా రూ. 3లక్షల కోట్లకు పైగా బిజినెస్

యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా మహా శివరాత్రి సందర్భంగా నిన్నటితో ముగిసింది. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో 66 కోట్లకు పైగా మంది భక్తులు పుణ్యస్నానం ఆచరించినట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద 66.21 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానంలో పాల్గొన్నారని తెలిపారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో అఖాడాలు, సాధువులు, మహామండలేశ్వర్ల ఆశీర్వాదంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. చరిత్రలో నిలిచిపోయే ఈ మహా కుంభమేళాలో భాగమైన భక్తులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ద్వారా ఏకంగా రూ. 3లక్షల కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. తద్వారా ఇది దేశంలో అతిపెద్ద ఆర్థిక కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది. కాగా, మహా కుంభమేళా ప్రారంభానికి ముందు సుమారు 40 కోట్ల మంది భక్తులు వస్తారని, దాదాపు రూ. 2 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతాయని ప్రాథమిక అంచనాలు ఉన్నాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) సెక్రటరీ జనరల్, బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. అయితే, దేశ విదేశాల నుంచి అపూర్వమైన స్పందన కారణంగా ఏకంగా 66.21 కోట్ల భక్తులు పాల్గొన్నారు. దీంతో రూ. 3 లక్షల కోట్లకు పైగా భారీ బిజినెస్ జరిగింది. ఆతిథ్యం, వసతి, ఆహారం, పానీయాల రంగం, రవాణా మరియు లాజిస్టిక్స్, మతపరమైన దుస్తులు, పూజ, హస్తకళలు, వస్త్రాలు ఇతర వినియోగ వస్తువులు వంటి అనేక వ్యాపార రంగాలు పెద్ద ఎత్తున ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించాయి. మహా కుంభమేళా జరిగిన ప్రయాగ్‌రాజ్ మాత్రమే కాకుండా దాని పరిధిలోని 100 నుంచి 150 కి.మీ దూరంలో ఉన్న నగరాలు, పట్టణాలకు కూడా భారీ వ్యాపారం జరిగింది. ఇక ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.7,500 కోట్లకు పైగా ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకారం... 14 కొత్త ఫ్లైఓవర్లు, ఆరు అండర్‌పాస్‌లు, 200కి పైగా రోడ్ల విస్తరణ, కొత్త కారిడార్లు, రైల్వే స్టేషన్ల విస్తరణ, ఆధునిక విమానాశ్రయ టెర్మినల్ నిర్మాణానికి ఈ రూ.7,500 కోట్లు ఖర్చు చేశారు. అదనంగా కుంభమేళా ఏర్పాట్ల కోసం ప్రత్యేకంగా రూ.1,500 కోట్లు కేటాయించారు.

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో స్కిల్‌బీ అవగాహన ఒప్పందం

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్‌బీ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... జర్మనీలో వృద్ధుల సంరక్షణ, ఆసుపత్రుల్లో 3 లక్షల మంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు. యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ వల్ల ప్రతి ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహాన్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10వేల మందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్‌బీ అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్‌మెంట్ స్టార్టప్‌లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ భాగస్వామ్యంతో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏపీఎస్ఎస్‌డీసీలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఏపీని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఏపీఎస్ఎస్‌డీసీ సీఈఓ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండీ రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.

# ముగిసిన వల్లభనేని వంశీ 3 రోజుల కస్టడీ..

విజయవాడ

సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోలీసు కస్టడీ ముగిసింది. వంశీని విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు మూడు రోజుల పోలీసు కస్టడీకి అనుమతించిన సంగతి తెలిసిందే. కృష్ణలంక పోలీస్ స్టేషన్ లో వంశీని పోలీసులు విచారించారు. ఈరోజు విచారణ ముగిసిన అనంతరం వంశీని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. కాసేపట్లో ఆయనను జైలుకు తరలించనున్నారు.హా వంశీతో పాటు మరో ఇద్దరు నిందితులు లక్ష్మీపతి, శివరామకృష్ణను పోలీసులు విచారించారు. సత్యవర్ధన్ కిడ్నాప్ లో ఎవరి ప్రమేయం ఉందనే దానిపై ఆరా తీశారు. వంశీ చెపితేనే సత్యవర్ధన్ ను తీసుకెళ్లామని వారు చెప్పినట్టు సమాచారం. మరోవైపు తనకేమీ తెలియదని విచారణలో వంశీ చెప్పినట్టు తెలిసింది. తన మూడు ఫోన్లు ఎక్కడున్నాయనే దానిపై కూడా తనకు తెలియదని వంశీ చెప్పినట్టు సమాచారం.హా

# రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం దురదృష్టం: కిషన్ రెడ్డి

న్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధానాలకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రం నుండి నిధులు తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారా? అని ప్రశ్నించారు

# పోసాని భార్య కుసుమలతకు ఫోన్ చేసి పరామర్శించిన జగన్

పోలీసులు... అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. పోసాని అరెస్ట్ నేపథ్యంలో ఆయన భార్య కుసుమలతకు వైసీపీ అధినేత జగన్ ఫోన్ చేసి పరామర్శించారు. పోసానికి పార్టీ అండగా ఉంటుందని ఆమెకు ధైర్యం చెప్పారు. 'దేవుడు అంతా చూస్తున్నాడు. మీరు ధైర్యంగా ఉండండి. మీకు అందరం తోడు ఉంటాం' అని తెలిపారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులందరినీ కోర్టు వద్దకు పంపించామని చెప్పారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన ఎక్కువ రోజులు కొనసాగదని చెప్పారు.

జనసేన నేత జోగిమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓబులవారిపల్లె పీఎస్ లో పోసానిపై కేసు నమోదయింది. 196, 353 (2), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# అక్రమ నిర్మాణాలకు చెక్...

## ఏపీ ప్రభుత్వ కీలక మార్గదర్శకాలు

సూచించారు. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి వచ్చేలా చూడాలని సూచనలు చేశారు. భవన నిర్మాణ ప్రణాళిక మంజూరు సమయంలోనే అండర్ టేకింగ్ తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలని సూచించారు. ప్లాన్ మేరకు నిర్మాణం లేకపోతే నివాసయోగ్య ధ్రువపత్రం జారీ చేయకూడదని పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ స్పష్టపరిచారు. డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వొద్దని చెప్పారు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు ఉంటాయని అన్నారు. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్సులు జారీ చేయెుద్దని ఆదేశాలు జారీ చేశారు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియేషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలని పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సూచించారు.

# ఉగాదికి పట్టాలెక్కుతున్న పీ4 విధానం

అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పీ4 కార్యక్రమానికి ఉగాది నుంచి శ్రీకారం చుడుతోంది. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 విధానాన్ని ప్రవేశ పెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనంగా ఈ కార్యక్రమం ద్వారా అట్టడుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి 'పీ4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ - బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఉండవల్లి నివాసంలో శాఖపరమైన సమావేశాన్ని నిర్వహించారు.

పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం:

సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు సమజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం యొక్క ముఖ్య ఉద్దేశం కావాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమ్కైన విధానం ఉండాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఉగాది నాటికి అమల్లోకి పీ4 విధానం:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానం (%జూబఎశ్రీఱఛ జూప్త్రఱశ్రీ-ఖత్‌ప్త్రతీశీజూఱఛ జూవశీజూశ్రీవ జూఖతీఱఎఱజూఫ్‌ఱశీఅ%) ఈ ఉగాది నాటికి కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటుంబాలకు లబ్ది పొందుతాయి.

కుటుంబాల ధృవీకరణ

ఈ విధానం ద్వారా లబ్ది పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జీఎస్‌డబ్ల్యుఎస్ డేటాబేస్, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభ ధృవీకరణ ద్వారా గుర్తించడం జరుగుతోంది. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ వెహికల్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు.

కొనసాగుతున్న హౌస్ హెుల్డ్ సర్వే

హౌస్ హెుల్డ్ సర్వే మొదటి దశ కింద రాష్ట్రంలో 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే జరుగుతోంది. ఇది మార్చి 2కి పూర్తవుతుంది. ఈ పది జిల్లాల్లో 52 లక్షల కుటుంబాలు ఉంటే 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయ్యింది. రెండో దశ కింద రాష్ట్రంలో మిగిలిన 16 జిల్లాల్లో హౌస్ హెుల్డ్ సర్వే మార్చి 8 నుంచి మొదలుపెట్టి మార్చి 18 నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. పేద కుటుంబాలకు ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలకు అదనంగా వారి సాధికారత కోసం పి4 విధానం ద్వారా సాయం చేయనున్నారు. ఈ సర్వేలు అట్టడుగున ఉన్న వారిని గుర్తించడానికే తప్ప...వీటి ఆధారంగా ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ది దారుల్లో ఎటువంటి మార్పులు చేయరు.

అనుసంధానమే 'సమృద్ధి బంధనమ్'

లబ్దిదారుల ధృవీకరణ పూర్తి అయిన తర్వాత సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫామ్‌లో ఆయా కుటుంబాల వివరాలు పొందుపరుస్తారు. లబ్ది పొందాల్సిన కుటుంబాలతో సాయం చేసే కుటుంబాలను అనుసంధానించడమే ప్రభుత్వ పాత్రగా ఉంటుంది. ఎక్కడా ప్రభుత్వం నేరుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదు. మ్యాచింగ్, ఎనర్జింగ్, ట్రాకింగ్...వరకే ప్రభుత్వ పాత్ర ఉంటుంది. ఇందులో ఎటువంటి ఒత్తిడి ఉండదు....స్వచ్ఛంధంగా ఆయా కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చు.

పీ4'లోకి ఆగస్ట్ కల్లా 5 లక్షల కుటుంబాలు

ఈ ఉగాదికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమల్లోకి రానున్న ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను 'సమృద్ధి బంధనమ్' కింద తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సహా సీనియర్ అధికారులు పీయూష్ కుమార్, కాటంనేని భాస్కర్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అరబుపాలెంలో ఘనంగా విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం వినాయకుని ప్రతి స్థాపన దినోత్సవం



ఎలమంచిలి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
నియోజకవర్గం మునగపాక మండలం అరబుపాలెం గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం వినాయకుని ప్రతిష్టాపన దినోత్సవ కార్యక్రమం బాలవీరుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి వెండితో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, పెద్దలు విగ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం ఆధ్వర్యంలో పెంటకోట రామ్మూర్తి గారి కుమారులు వితరణతో 3000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం సభ్యులు ఆడారి యోగేశ్వరరావు, పోలిమేర సంగమేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు బొడ్డేడ బుజ్జి, గ్రామ ఉపసర్పంచ్ దొడ్డి బుజ్జి, మాజీ పాల సంఘం అధ్యక్షులు కోయిలా చిన్న ఎర్రయ్య నాయుడు,ఆదారి మహేష్, బోడ్డెడ గంగాధరావు,బొడ్డేడ ఆదినారాయణ, బొడ్డేడ సూరీ అప్పారావు, బొడ్డేడ మోహన్ శ్రీనివాసరావు, బొడ్డేడ రమేష్, కొయ్యలాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు




# అబ్దుల్ కలాం సేవా సంఘం ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి కార్యక్రమం

అనకాపల్లి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
నేడు చంద్రశేఖర్ ఆజాద్ గారి 94 వ వర్ధంతి సందర్భంగా అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల జంక్షన్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర స్వాతంత్ర సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ గారి వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ



మీ నరాల్లోని రక్తం మరగకపోతే., మీ నరల్లో ప్రవహిస్తుంది రక్తమే కాదు నీరు దేశ ప్రజల్లో స్వాతంత్రోద్యమ కాంక్షను రగిల్చిన విప్లవవీరుడు, బ్రిటిషర్ల ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కెరటం "చంద్రశేఖర్ ఆజాద్" గారి వర్ధంతి సందర్భంగా ఆయన ను స్మరించుకుంటూ తన పేరులోనే స్వాతంత్ర్యన్ని చేర్చుకొని బ్రిటీషర్ల చేతిలో చావడం కంటే ఆత్మ హత్యే మేలని దేశం కోసం ప్రాణాలు వదిలిన చంద్రశేఖర్ ఆజాద్.. నీపేరేంటని అడిగితే ఆజాద్ అని, తండ్రి పేరడిగితే స్వాతంత్ర్య%శీ% అని, మీ ఇల్లెక్కడ అని అడిగితే జైలు అని, సగర్వంగా న్యాయమూర్తికి చెప్పిన విప్లవ వీరుడు చంద్ర శేఖర్ ఆజాద్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ బండి అప్పారావు, నటభూషణ్ శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ ముగడ అప్పారావు, ఆమ్ ఆద్మీ పార్టీ అనకాపల్లి కన్వీనర్ కొణతాల హరినాథ్, దిలీప్, ఆజాద్, నర్సింగరావు, సూరి అప్పారావు, సురేష్, రాము, కృష్ణ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరబుపాలెం ముసిలితల్లి గుడికి పావుతులం బంగారం విరాళం అందజేసిన అనకాపల్లి వాస్తవ్యులు

మునగపాక ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
ఎలమంచిలి నియోజకవర్గం అరబుపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముసలి తల్లి అమ్మవారి గుడికి అనకాపల్లి వాస్తవ్యులు బొడ్డేడ శ్రీను, శ్రీ బాలా జయంతి దంపతులు పావుతలం బంగారాన్ని విరాళంగా ముసలి తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు కోయిలాడ గంగాధర్ కు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాండ్రేగుల మధుబాబు, ఆడారి మహేష్ తదితరులు పాల్గొన్నారు





# పంగిడి పోతురాజు లోవ లో ఘనంగా శివరాత్రి వేడుకలు

బుచ్చియ్య పేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
బుచ్చయ్యపేట మండలం పంగిడి గ్రామంలో వెలిసియున్న పోతురాజు బాబు లోవ లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పోతురాజుబాబు ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు సహాయ సహకారాలతో ఉదయం





10 గంటల నుండి మూడు గంటల వరకు10 వేలు భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు విచ్చేసి పోతురాజు బాబు లోవ లో స్వామివారిని దర్శించుకున్నారు. పోతురాజు బాబు లావాలో తోటకూరపాలెం 1, కరక , తోతకురపాలెం 2 గ్రూపుల చే కోలాటం కోలాటం నిర్వహించి కోలాటాలు భక్తులను ఆకర్షితులను చేశాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, డైరీ డైరెక్టర్



గేదల సత్యనారాయణ ,మాజీ ఎంపీటీసీ రుత్తల రాము, ఎం వి వి సత్యనారాయణ, డొంకిన అప్పలనాయుడు గోకవాడ కోటేశ్వరరావు, దొడ్డు కిషోర్ ,దొండా నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షుని మార్పు?

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్‌ను నియమించాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం.

## పరిశీలనలో తైనాల, వాసుపల్లి పేర్లు

## రేపు నగరంలోని కార్పొరేటర్లు, నేతలతో ఉత్తరాంధ్ర సమన్వయకర్త భేటీ

విశాఖపట్నం– ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్‌ను నియమించాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు సమాచారం. మరో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేరును కూడా పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయంపై పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త, మాజీ మంత్రి కురసాల కన్నబాబు శనివారం నగరానికి వచ్చి నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా ప్రస్తుతం మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కొనసాగుతున్నారు. అమర్‌నాథ్‌ను అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ సమన్వయకర్తగా అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమర్‌నాథ్ స్థానంలో మరొకరికి పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించినట్టు తెలిసింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్‌కుమార్, వాసుపల్లి గణేష్‌కుమార్, మళ్ల విజయప్రసాద్ పేర్లను పరిశీలించినట్టు సమాచారం. మళ్ల విజయప్రసాద్ వ్యాపార నిమిత్తం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారని, అక్కడి నుంచి వచ్చి వెళుతున్నందున పార్టీ అధ్యక్ష బాధ్యతలను ఆయనకు ఇవ్వడం సముచితం కాదని జిల్లాకు చెందిన నేతలు కొందరు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డికి చెప్పడంతో మిగిలిన ఇద్దరి పేర్లను పరిశీలనలోకి తీసుకున్నట్టు చెబుతున్నారు. తైనాల గతంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, పార్లమెంట్ పరిశీలకుడిగా పనిచేశారు. వీరిద్దరిలో అధ్యక్ష బాధ్యతలు ఎవరికి అప్పగించాలనే దానిపై క్యాడర్ నుంచి అభిప్రాయాలు సేకరించాల్సిందిగా ఉత్తరాంధ్ర సమన్వయకర్త కురసాల కన్నబాబును అధిష్ఠానం ఆదేశించిందని, ఆయన వచ్చేనెల ఒకటిన (శనివారం) నగరానికి వస్తారని చెబుతున్నారు. ఈ సమావేశానికి హాజరుకావాలని ఇప్పటికే పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఇతర నేతలకు సమాచారం అందింది.



తైనాల విజయ్‌కుమార్   వాసుపల్లి గణేష్‌కుమార్

# జర్నలిస్టుల అక్రిడేషన్లు మూడు నెలలు పొడిగిస్తూ జీవో

విజయవాడ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
జర్నలిస్టుల అక్రిడేషన్లను మరోసారి పొడిగిస్తూ ఐ అండ్ టి ఆర్ డిపార్ట్మెంట్ మీడియా విభాగం జీవో విడుదల చేసింది. 2025 మార్చి 1 నుంచి మే 31 వ తేదీ వరకు అక్రిడేషన్లు చెల్లు బాటను పొడిగిస్తూ జీవో ఇచ్చారు. 2025 కొత్త అక్రిడేషన్ నియమాలను సిద్ధం చేసినట్లు,కొత్త గైడ్ లైన్లను పరిశీలించడం, తర్వాత కొత్త అక్రిడేషన్లు జారీ చేయడం కు సంబంధించి ముసాయిదాను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, అవి పరిశీలనలో ఉన్నాయని,ప్రభుత్వం నుంచి తుది అనుమతి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. కనుక ఇప్పటికే ఉన్న అక్రిడేషన్ కార్డుల చెల్లుబాటును తాత్కాలికంగా మరో మూడు నెలల కాలానికి ,లేదా కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేసే వరకు వర్కింగ్ జర్నలిస్టులకు అసౌకర్యం కలగకుండా అక్రిడేషన్ లను పొడిగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# స్ట్రాంగ్‌రూమ్‌లో బ్యాలెట్ బాక్సులు భద్రం

## పాడేరులో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సులు పెట్టిస్తున్న జేసీ అభిషేక్‌గౌడ. చిత్రంలో డీఆర్వో పద్మలత, ఎస్‌డీసీ లోకేశ్



పాడేరు, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో గురువారం జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను రాత్రి స్థానికంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. డివిజన్ పరిధిలోని 11 పోలింగ్ కేంద్రాల నుంచి తీసుకువచ్చిన బ్యాలెట్ బాక్సులను జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్ ఎన్నికల సిబ్బంది నుంచి స్వీకరించి, తాత్కాలిక స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచారు. అలాగే బ్యాలెట్ బాక్సులున్న స్ట్రాంగ్‌రూమ్‌కు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు

# ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధం : సీఎం చంద్రబాబు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం, మంత్రి నారా లోకేష్



ఉండవల్లి, ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
ప్రజాస్వామ్య దేశంలో ఓటే అతిపెద్ద ఆయుధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అభిప్రాయాన్ని తెలపడానికి, ప్రజాస్వామ్యాన్ని చైతన్య పరచడానికి ఓటు ద్వారా అవకాశం కలుగుతుందన్నారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని గాదె రామయ్య %-% సీతారావమ్మ ఎంపీయూపీ స్కూల్ బూత్‌లో మంత్రి నారా లోకేష్‌తో కలిసి వెళ్లి ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ...ఓటు వేయడం అందరి బాధ్యత అని, దాన్ని హక్కుగా వినియోగించుకోవాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, దేశ ప్రతిష్టకు ఓటు బలంగా పని చేస్తుందని అన్నారు.

# పోసాని కృష్ణ మురళీకి 14 రోజుల రిమాండ్ ..



అన్నమయ్యజిల్లా: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
రచయిత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళీ కి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్‌లో బుధవారం రాత్రి అరెస్టు చేసిన పోలీసులు గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లె పోలీస్టేషన్‌కు తరలించారు. 8 గంటల విచారించిన పోలీసులు పోసానికి వైద్య పరీక్షల నిర్వహించిన అనంతరం రాత్రి 9.30 గంటలకు రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరిచారు. శుక్రవారం తెల్లవారుజాము 5 గంటల వరకు సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. పోసాని తరఫున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఎన్ఎస్ చట్టం ప్రకారం పోసానికి 41ఏ నోటీసులు ఇచ్చి బెయిల్ ఇవ్వాలని పొన్నవోలు కోర్టును కోరారు. కాగా పోసానికి రిమాండ్ విధించాలని పోలీసుల తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న మేజిస్ట్రేట్ పోసానికి 14 రోజుల వరకు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారు. దీంతో పోసానిని కడప కేంద్రకారాగానికి తరలించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# అన్నసంతర్పణ లేక భక్తుల ఆకలి కేకలు

## తీవ్ర విమర్శలు-దయార్ధ హృదయంతో ఆదుకున్న పలువురు దాతలు

రావికమతం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
కళ్యాణపులోవ తిరుణాళ్లకు ఈ ఏడాది ముందు ఎన్నడు లేని విధంగా లక్షల సంఖ్యలో యాత్రికులు, భక్తులు తరలివచ్చారు. అయితే గడిచిన 15 ఏళ్లుగా ఇక్కడ నిర్వహిస్తున్న భారీ అన్న సమారాధన కార్యక్రమం ఈ ఏడాది ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఆకలితో అలమటించారు.







ఎప్పటి మాదిరిగా అన్నదాన కార్యక్రమం ఉంటుందని పిల్లాపాపలతో పలు జిల్లాల నుంచి యాత్రికులు తరలివచ్చారు. అయితే ఎన్నికల కోడ్ నెపంతో ఇక్కడ అర్ధాంతరంగా ఆ కార్యక్రమం ఆపివేయడంతో పలువురు పిల్ల పాపలతో అవస్థలు పడ్డారు. ఏటా 25 ప్రత్యేక కౌంటర్లు ద్వారా రోజు వేలాదిమందికి అన్నదానం చేసేవారు. అయితే ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం లేకపోవడం మరోపక్క అక్కడక్కడ ఏర్పాటు చేసిన కాకా హొటల్లో నిర్వాహకులు టిఫిన్ ఇతర తినిబండారాలను అందించలేకపోవడంతో భక్తుల ఆకలి కేకలు వినిపించాయి. దీంతో దయార్ధ హృదయులైన గ్రామ గ్రామాన పలువురు దాతలు స్పందించి యాత్రికులకు పలు సౌకర్యాలను కల్పించారు. జడ్ కొత్తపట్నం, గంపవానిపాలెం, కొత్తకోట,ధర్మవరం గ్రామాలలో పలుచోట్ల దాతలు రామన్న పాత్రుడు, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ వేణు, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్కుమార్ , పెనుగొండ నూకేశ్వరరావు దంపతులు, ఉల్లూరి రాజు, ఈశ్వరరావు దంపతులు, కొత్తకోట వాసవి మరియు వనిత క్లబ్ నిర్వాహకులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవా సంఘ సభ్యులు పలుచోట్ల ఉచిత ప్రసాదాలను పులిహోర మజ్జిగ వితరణ కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తుల అవసరాలను తీర్చారు. యాత్రికులు భక్తులతో పాటు పలువురి ప్రశంసలు పొందారు.

# రెండో రోజు రెట్టింపు స్థాయిలో పోటెత్తిన భక్తులు - కళ్యాణపులోవలో ఇసుక వేస్తే రాలనంత జనం -

## విజయవంతంగా పోలీసు సేవలు - సీఐ కోటేశ్వరరావు కు పలువురి ప్రశంసలు.

రావికమతం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
కళ్యాణపులోవ తిరణాలకు రెండో రోజు అయిన గురువారం నాడు రెట్టింపు స్థాయిలో యాత్రికులు భక్తులు పోటెత్తారు. మున్ని అన్నాడు లేని విధంగా







ఇసుకవేస్తే రాలనంతగా యాత్రికులు రావడంతో యాత్రా స్థలం కిటకిటలాడింది. గురువారం సుమారు లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే తండోపతండాలుగా భక్తులు తరలి రావడం, నర్సీపట్నం అనకాపల్లి డిపో నుంచి వేసిన 75 స్పెషల్ సర్వీసులు కిక్కిరిశాయి. దీంతో కొత్తకోట సీఐ కోటేశ్వరరావు అప్రమత్తమయ్యారు . మొదటిరోజు 350 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించగా . రెండో రోజు భక్తుల రద్దీ ఎక్కువ అవ్వడంతో అప్పటికప్పుడు అనకాపల్లి డిఎస్పి శ్రావణితో సంప్రదింపులు జరిపి అదనంగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. దొండపూడి నుంచి కళ్యాణపులోవ వరకు రోడ్డు పొడుగునా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు . జేబుదొంగల ఎక్కడికి ఎక్కడికి అక్కడ మఫ్టీలో ప్రత్యేక సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. స్నాన ఘట్టాల వద్ద , ఆలయం వద్ద , క్యూ లైన్ ల రహదారిలలో వివిధ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేశారు. రద్దీ, ట్రాఫిక్ జామ్ ప్రదేశాలనుకంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించి యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టారు. తప్పిపోయిన పలువురు బాలబాలిక లను ఒకచోటకు చేర్చి వారి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.భారీ స్థాయిలో భక్తులు తరలివచ్చినప్పటికీ ఎటువంటి అపశృతి చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బందికి సూచనలు ఇచ్చిన సీఐ కోటేశ్వరరావును డి.ఎస్.పి శ్రావణి తో పాటు ఎండోమెంట్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు భక్తులు కూడా అభినందించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు




మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
మాడుగుల కేంద్రంలో జరిగిన ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాతంగా జరిింది. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్ర నాలుగు గంటల వరకు జరిగిన ఈ ఉపాద్యాయ ఎన్నికలకు సంబందించి పోలింగ్ జరిగింది. అయితే మాడుగుల మండలానికి సంబంధించి 55 మంది ఓట్లు నమోదు కావాల్సి ఉండగా 53 ఓట్లు 96.35శాతం ఓట్లు నమోదయ్యాయని అసిస్టెంట్ ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ అదికారిణి (ఏఈ ఆరో) కె రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా దీంట్లో పురుషులకు సంబంధించి 39 ఓట్లు కాగ, 38ఓట్లు పోలవ్వగా, మహిళలు ఓట్లు 16కి గాను 15 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. కాగా పోలవ్వలేని రెండు ఓటల్లో ఒకరు కుంభమేళాకు వెళ్లగా, మరో ఓటుదారుడు ఆరోగ్య పరిస్థితులు బాగోలేని కారణంగా ఓటు హక్కుని వినియోగించుకోలేకపోయారని ఆమె తెలిపారు. ఉదయం నుంచి జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాతంగా జరిగేలా స్థానిక ఎప్పి నారాయణరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఓటింగ్ జరిగిన సెంటర్ వద్ద 144 సెక్షన్ విధించారు. ఎన్నికల పర్యవేక్షణ రూట్ అధికారి బ్రి నాగేశ్వరావు సెక్టార్ అధికారి చిన్నంనాయుడు. ఎలక్షన్ డిటీ ఎం రాజా, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రామరపు నాగేశ్వర్రాలు ఎన్నికలు సక్రమంగా జరిగేలా పర్యావేక్షించారు.

# ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు

ఆలమూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలను పురస్కరించుకుని మండల కేంద్రమైన ఆలమూరులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గురువారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాదికారి డి.సాయికిషోర్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ (83), స్త్రీశక్తి భవనం (84), మండల విద్యాశాఖ (85) కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఈఉచిత వైద్య శిబిరాలను తహసీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవివి.రాజా పరిశీలించారు. ఓటు వేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లకు వైద్యారోగ్య సేవలను అందించారు. వైద్యారోగ్య ప్రతినిధులు కె.శ్వేత, పి.జయమణి, ఎస్.సంధ్యారాణి, ఈ వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు కె.సత్యనారాయణ, రామన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నపూర్ణ లింగేశ్వర స్వామి దేవాలయంలో భారీ అన్నసంతర్పణ

నాతవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



నాతవరం మండలం చమ్మచెంత తాండవ నది ఒడ్డున వెలసిన శ్రీ అన్నపూర్ణ లింగేశ్వర స్వామి దేవాలయంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం చాలా సంవత్సరాల నుంచి ఆనవాయితీగా జరుపుతున్నారు పూజలు కూచిపూడి డ్యాన్స్ నాట్యాలతో ఆనవైతిగా నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ ఈ శివాలయం ప్రసిద్ధిగాంచిందిగా భక్తుల నమ్మకంకోరికలు తీరుతాయని నమ్మకం ముందుగా నది ఒడ్డున ఉన్న తాండవ కాలంలో స్నానం ఆచరించి ఆ తర్వాత దర్శించుకుంటారు మూడు రోజులు భూదీ అమావాస్య ఇంకొక రోజు అదనంగా తీర్థ మహొత్సవాలు జరుగుతాయి ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ గ్రామ పెద్దల సహకారంతో జరిపించారు



# అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రామసేన, బిజెపి సభ్యులు



గోకవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

గోకవరం మండలం అచ్యుతాపురంలో ఉమా నాగలింగేశ్వర స్వామి (శివాలయం) వద్ద, మహాశివరాత్రి పురస్కరించుకొని, గురువారం నిర్వహించిన, అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అదేశాల మేరకు రామసేన సభ్యులు, మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తొలిత ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని సత్కరించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 10 వేల రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు గత రెండు రోజుల క్రితం అందజేశారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు, బీజేపీ మండల అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి, గ్రామాల అభివృద్ధికి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకు కంబాల శ్రీనివాస రావు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, పాసల గణేష్, ప్రగడ ప్రభ, ఉంగరాల ఆదివిష్ణు, రామసేన సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు కోసం ప్రత్యేక వైద్యశిబిరం

రామసముద్రం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించే వాళీశ్వర ఆలయం దగ్గర భక్తులు కోసం మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లీలా, డాక్టర్ సునీత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ లు పరిశీలించారు. ఈవో ఆర్ డి సుధాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్, వైద్య సిబ్బంది,ఆశాకార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

యు కొత్తపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలం లోఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పట్టబద్రుల తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించామని మొత్తం 18 24 మంది పట్టభద్రులు ఉండగా మూడు పోలింగ్ కేంద్రాల్లో యు కొత్తపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో మరియు యు కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో మొత్తం 1320 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 72%37 శాతం పోలింగ్ జరిగిందని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని మండల తాసిల్దార్ జి చిన్నారావు తెలిపారు. అదేవిధంగా మార్చి 3వ తేదీన కౌంటింగ్ ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుందని ఆయన తెలియజేశారు

# గోకవరంలో ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ ఓటింగ్

గోకవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ గోకవరం మండలంలో గురువారం ప్రశాంతంగా జరిగింది. గోకవరంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో ఉదయం 8 గంటల నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రులు తరలివచ్చారు. మండలంలో మొత్తం 1581 ఓట్లకు 1203 ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 4 గంటల వరకు క్యూలైన్‌లో వేచి ఉన్న ఓటర్లకు పోలింగ్ అధికారులు వీరన్న, రాజారావులు ఓటు హక్కు కల్పించారు. మండలంలో మొత్తం 76 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# విద్యుత్ అంతరాయం

ఆలమూరు,( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



శుక్రవారం నాడు ఉదయం : 08:30 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు ఆలమూరు విద్యుత్ సబ్ స్టేషన్ లొ మరమ్మతుల నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయబడును .11కే వి ఇండస్ట్రియల్ 1,11కే వి ఇండస్ట్రియల్ 2 విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగునని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగునని రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కె .రత్నాల రావు తెలియజేయుచున్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్.

## పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి






భీమవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వెల్లడించారు.గురువారం భీమవరం పట్టణంలోని పిఎస్ఎమ్ బాలికల ఉన్నత పాఠశాలను, వీరవాసరంలోని ఎం ఆర్ కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఓటర్లుతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు డివిజన్ ల్లో ఆర్డీఓలు నోడల్ అధికారులుగా ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 93 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి సమస్య లేకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. మూడు డివిజన్ కేంద్రాల్లో పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను భీమవరం కలెక్టరేట్లో అప్పగించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పోలింగు బాక్సులను ఏలూరు జిల్లాలోని ఏలూరులో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడమైనదన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు రాలేదన్నారు. మార్చి మూడో తేదీన ఏలూరు జిల్లా ఏలూరు నందు ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలో 20 మండలాల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం తహసీల్దార్ రావి రాంబాబు, వీరవాసరం తహసిల్దార్ రామాంజనేయులు, తదితరులు ఉన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు కుర్మా సురేష్ మృతి



గన్నవరం,( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు కుర్మా సురేష్ అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మృతి చెందారు.గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సురేష్ కొంత కాలం ఆసుపత్రి చికిత్స పొందారు. ఇటీవల ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటివద్దనే వుంటున్నారు.ఐతే గురువారం మధ్యాహ్నం హటాత్తుగా అస్వస్థత గురై మరణించారు.

ఎన్నో ఏళ్లుగా పత్రికా రంగంలో వివిధ పత్రికలలో పని చేసిన అపార అనుభవం గడించారు. అందరికీ సౌమ్యుడుగా పలువురు అధికారులకు, రాజకీయనాయకులకు ముఖ్యంగా గన్నవరం ప్రాంత ప్రజలకు సురేష్ తన వార్తలతో సుపరిచితమే. ఆయనకు భార్య,ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.సురేష్ మృతి పట్ల జర్నలిస్టులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పెద్ద ఎత్తున జర్నలిస్టులు సురేష్ భౌతకకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.సురేష్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## పోలింగ్ సరళిని ఆకస్మికంగా పరిశీలించిన టి.రాహుల్ కుమార్ రెడ్డి

అత్తిలి( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.గురువారం అత్తిలి ఎస్ వి ఎస్ ఎస్ అండ్ ఆర్ట్స్ కాలేజీలో జరుగుచున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పోలింగ్ సరళని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఇబ్బంది పడకుండా చూడాలని స్థానిక తహసిల్దార్, ఎలక్షన్ అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటల నుండి పోలింగ్ కేంద్రాల లకు తరలి వచ్చి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని అన్నారు. ఎక్కడ ఎటువంటి అల్లర్లు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ సరళి సాయంత్రం నాలుగు గంటలకు ముగియనున్నదని తెలిపారు. అనంతరం జిల్లాలోని 20, మండలాల్లోని పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ బందోబస్తుతో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ భీమవరం రిసెప్షన్ సెంటర్ కు తరలిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంలో తాహసిల్దార్ దసిక వంశీ, ఎలక్షన్ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ స్పీకర్ రఘురామ





ఆకివీడు:( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు తన ఓటు హక్కును ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని మాదివాడ గర్ల్స్ హైస్కూల్ నందు వినియోగించుకోవడం జరిగింది. అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ పోలింగ్ చాలా ప్రశాంతంగా జరుగుతుందని అధికారులు ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు. విజ్ఞానవంతులైన పట్టాభద్రులు ప్రభుత్వం వైపు ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వాన్ని వారు నమ్ముతున్నారని వారి నమ్మకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఒమ్ము చేయరని ఆయన తెలిపారు. వైసిపి చేస్తున్న జిమిక్కులను ప్రజలు గమనిస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పిన వారికి అర్థం కావడం లేదని త్వరలోనే వైసీపీ భూస్థాపితం అవ్వచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కొన్ని శక్తులు ఆటంకం కలిగించాలని చూస్తున్నారని వారి ఆటలు ఉండి నియోజకవర్గ ప్రజల ముందు సాగవని ఉండి నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని ఎవరు ఎన్ని విమర్శలు చేసిన ప్రజల సంక్షేమం కోసం తాను భరిస్తానని ప్రజా సంక్షేమమే తన ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకునే వారిని ప్రజలు చూస్తూ ఊరుకోరని వారికి తగిన రీతిగా గుణపాఠం చెబుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థి విజయానికి సమిష్టిగా కృషి చేశాం

### కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ



భీమవరం:( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
తెలుగుదేశం పార్టీలో క్రమశిక్ష కలిగిన నాయకుడు పెరాబత్తుల రాజశేఖరంను ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుండి ఎన్డీఏ కూటమి పక్షాల నాయకులు అభ్యర్థి గెలుపుకోసం సమిష్టి కృషి చేశారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. భీమవరం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం సామాన్య కార్యకర్తగా టిడిపిపార్టీకి అంకితభావంతో పనిచేస్తూ నేడు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కుటమి అభ్యర్థిగా పోట చేసి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు.పట్టభద్రులు ఎమ్మెల్సీ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం మాట్లాడుతూ కుటమి అభ్యర్థిగా ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి మద్దతుతో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీచేసిన నాకు అత్యంత ఆదరణతో గురువారం జరిగిన ఎన్నికలలో పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి రాజశేఖరం విజయానికి కృషి చేసిన ఎన్డీఏ కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభ్యర్థి రాజశేఖరం కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఈసమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి ఉండి నియోజవర్గ పరిశీలకుడు నాగేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు



తణుకు:( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
ఎన్డీఏ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతీ పేద కుటుంబానికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించి పేదల సొంతింటి కల నెరవేర్చాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు.గురువారం సీపీఐ, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో తణుకు మండలం వేల్పూరు గ్రామంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద ఇళ్ళస్థలాలు అర్జీలు పూర్తిచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ పేదలు స్వంత గృహాలు లేక అద్దె ఇళ్ళకు అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు.పేదలు అద్దె ఇళ్ళల్లో కాకుండా స్వంత ఇళ్ళలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు 5 నుంచి 6 వేల రూపాయలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించి ఇళ్ళు లేని పేదలను ఆదుకోవాలని భీమారావు కోరారు.ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి,రాష్ట్ర సమితి సభ్యురాలు వై. నాగలక్ష్మి, జక్కంపూడి సత్యనారాయణ, ఎన్. రామశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి నియోజకవర్గంలోని శివాలయాలను దర్శించుకున్న..

## ఎమ్మెల్యే షాజహాన్ భాష, టిడిపి నాయకులు..

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





మదనపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ శివాలయాలను ఎమ్మెల్యే షాజహాన్ భాష గురువారం దర్శించుకున్నారు. నిమ్మనపల్లి మండలం, తవళంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నేల మల్లేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్,శ్రీ నేల మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వహుకులు, అర్చకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శింప చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తరువాత సీటీఎం గ్రామంలోని శివాలయంలో జరిగిన ప్రజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అక్కడి నుండి వేంపల్లి మల్లయ్య కొండలో జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు. వేంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ప్రముఖ టిడిపి నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. స్వామివారిని దర్శనం చేసుకుని మల్లయ్య కొండ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు, ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన తాగునీరు, కమ్యూనిటీ హాల్, ఇతర సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎంతో ముఖ్యమైన, పవిత్రమైన వేంపల్లి మల్లయ్య కొండను అన్ని విధాలకు అభివృద్ధి చేసేలా శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద, రెడ్డి స్వామి, పారపట్ల సురేంద్ర రెడ్డి, జంగాల వెంకటరమణ, రైస్ మిల్ శశి కుమార్, సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ భారతి, నవీన్ చౌదరి, జీవీ నాయుడు, పూలకుంట్ల హరి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లి మల్లయ్య కొండలో జరిగిన మహాశివరాత్రి..

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న విజయభారతి స్కూల్. కరస్పాండెంట్ ఎన్. సేతు, కురవంక సర్పంచ్.. పసుపులేటి చలపతి, బి వై ఎస్ అధ్యక్షులు పునీత్..

మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మదనపల్లి రూరల్ మండలం, వేంపల్లి గ్రామపంచాయతీ, మల్లయ్య కొండపైన వెలిసి శైవ క్షేత్రంలో మహాశివరాత్రి పండగ సందర్భంగా రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా పూజ కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా గురువారం ఈ పూజా కార్యక్రమంలో విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ ఎన్.సేతు, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు పునీత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వసులు సేతు, పసుపులేటి చలపతిలను దుశ్యాలవులతో ఘనంగా సత్కరించారు. ఆ తరువాత వీరు కొండ కింద నుండి మెట్ల మార్గం ద్వారా కొండ పైకి వెళ్లి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వీరికి స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కొండ కింద జరిగిన అన్నదాన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ప్రతి ఏటా మహాశివరాత్రి



పండగ సందర్భంగా వేంపల్లి మల్లయ్యకొండ పైన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేంపల్లి గ్రామపంచాయతీలోని పెద్దలు, గ్రామస్తులు ఈ పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పసుపులేటి శశికుమార్, లావణ్య, పాత్రికేయులు జీవి శివారెడ్డి, వి.వి. రాజు, శివ, లారీ ఓనర్ రఫీ, చిరు, హరి, తదితరులు పాల్గొన్నారు.

# 5న విచారణకు రండి

## మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు బెజవాడ పోలీసుల నోటీసులు

## పోక్సో కేసులో బాధితుల పేర్ల వెల్లడిపై గత ఏడాది ఫిర్యాదు

## కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు

అనంతపురం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



వైసీపీ మాజీ ఎంపీ, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్‌కు విజయవాడ సైబర్ క్రైం పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోక్సో కేసులో బాధితుల వివరాలను మీడియా సమావేశంలో ఆయన బహిరంగంగా వెల్లడించారంటూ రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ గత ఏడాది నవంబరు 2న ఫిర్యాదు చేశారు. దీంతో మాధవ్‌పై విజయవాడ సైబర్ క్రైం పోలీసులు బీఎన్ఎస్ 72, 79 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గురువారం రాత్రి విజయవాడ నుంచి వారు అనంతపురం వచ్చి మాధవ్ నివాసానికి వెళ్లారు. ఈ కేసులో మార్చి 5న విజయవాడలో విచారణకు రావాలని సూచించారు. విజయవాడ పోలీసులు ఆయన ఇంటికి వచ్చారని, అరెస్టు చేయబోతున్నారని ప్రచారం జరగడంతో మాధవ్ అనుచరులు, వైసీపీ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. అయితే పోలీసులు నోటీసులు మాత్రమే ఇచ్చి వెళ్లిపోయారు.

# మదనపల్లి సోమేశ్వర స్వామి ఆలయంలో..

## అన్నదానం నిర్వహించిన కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు దంపతులు

మదనపల్లి

( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



మదనపల్లి పట్టణం, శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో పాల్గొన్న భక్తులకు గురువారం వైయస్సార్సీపి కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు దంపతులు అన్నదానం నిర్వహించారు. మహాశివరాత్రి




పండగ సందర్భంగా సోమేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఉపవాసాలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఉపవాసాలతో ఉన్న భక్తులకు వైయస్ఆర్సీపీ ముఖ్య నాయకులు ఆంజనేయులు, కౌన్సిలర్ సుగుణ అన్నదానం నిర్వహించి ఆకలి తీర్చారు. మహాశివుని భక్తుడైన ఆంజనేయులు భక్తులకు అన్నదానం చేయడం సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

# వేంపల్లి మల్లయ్య కొండలో మహా శివున్ని దర్శించుకున్న...

## తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు..




మదనపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మదనపల్లి నియోజకవర్గం, వేంపల్లి గ్రామం, మల్లయ్యకొండ శివాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు. గురువారం ఆలయ కమిటీ నిరవకులు చినబాబుకు ఘన స్వాగతం పలికి స్వామివారిని దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్, శ్రీకాంత్, శశి, ప్రకాష్ పాల్గొన్నారు....

# శ్రీ మేధా దక్షిణామూర్తి శివాలయం ఉత్సవాలు ప్రారంభం

దెందులూరు. ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)





చన కాశీగా ప్రసిద్ధిగాంచి పూజలు అందుకుంటున్న చల్ల చింతలపూడి లోని శ్రీ మేధా దక్షిణామూర్తి శివాలయం ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలత ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాల పోస్టర్లను విడుదల చేశారు ఆలయ అర్చకులు తో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ ఎంపీటీసీ సింహాద్రి పద్మావతి శ్రీమన్నారాయణ మాజీ వార్డ్ మెంబర్ వేమన నాగరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దెందులూరు శ్రీరామవరం జోగన్నపాలెం పోతులూరు కొవ్వలి గంగన్నగూడెం గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక అలంకరణ చేశారు షాబాయిమానంగా శివాలయాలను మోస్తావు చేశారు. శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు భక్తులు స్వామివారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు శివాలయాల్లో అన్నదానాలు చేశారు. చల్ల చింతలపూడి శివాలయంలో పాటేమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ ఎలమర్తి శ్రీనివాసరావు స్వామివారికి పూజలు నిర్వహించారు. 5000 మందికి ప్రసాదం పంపని గాలి గూడెంలో శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గాలాయగూడెం బస్టాండ్ సెంటర్ ఎదుట ఏలూరు నుంచి ద్వారకాతిరుమల వెళ్లిన దాదాపు 5,000 మంది పైగా భక్తులకు ప్రసాదం త్రాగునీరు పంపిణీ చేశారు.

# మాకా సెట్ ను పరిశీలించిన మైనార్టీ వెల్ఫేర్ రాష్ట్ర కమిషనర్

దెందులూరు. ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



జోగన్నపాలెంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలను శుక్రవారం మైనార్టీ వెల్ఫేర్ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ చెరుకూరు శ్రీధర్ పరిశీలించారు. తరగతులు విద్యా విధానం సౌకర్యాలు సాధించిన ఫలితాలపై కళాశాల ఫౌండర్ కరస్పాండెంట్ వసీవుల్లా ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలో కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ భావితరాలకు స్వయం ఉపాధి ఉన్నత విద్య లు కల్పన అందించేలా రాష్ట్ర ప్రభుత్వ సహకారం సమన్వయం మాకా సెట్ కళాశాలకు అందిస్తామని ప్రకటించారు. కళాశాల కరస్పాండెంట్ వసీవుల్లా డైరెక్టర్లు మొహమ్మద్ వుసామా అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అసంబద్ధమైన సెక్షన్లు పెట్టి పోసాని కృష్ణమురళి అరెస్టు..

**కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప..**

**హామీల అమలు ఎక్కడా జరగలేదు..**

**తప్పులు కప్పిపుచ్చుకోవడానికే అక్రమ అరెస్టులు..**

**కూటమి పాలనపై మండిపడ్డ మదనపల్లి నియోజకవర్గ.**

**వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్..**

మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



సినీ నటుడు, వైసీపీ మద్దతుదారుడు పోసాని కృష్ణమురళి అరెస్టుతో కూటమి ప్రభుత్వం హామీలు అమలు గాలికి వదిలేసి రెడ్ బుక్ రాజ్యాన్ని అమలు చేస్తుందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. కేవలం కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైసీపీ మద్దతుదారులపై అన్యాయంగా కేసులు పెడుతూ వేధిస్తోందని గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు ఎల్లకాలం కొనసాగవని ధ్వజమెత్తారు. పోసాని అరెస్టుతో ప్రభుత్వం అరాచకం తీవ్రస్థాయికి చేరినట్టైందని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టు వద్దని చెప్పినా అసంబద్ధమైన సెక్షన్లతో కేసులు పెట్టి వేదిస్తున్నారని అందుకు పోసాని కృష్ణమురళి అరెస్టు ఉదాహరణ అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా నడుచుకోవద్దని పోలీసులను కోరుతున్నామని తెలిపారు. అనారోగ్యంతో వున్న పోసాని కృష్ణమురళి ని శివరాత్రి పండుగ రోజు అరెస్టు చేయడం దుర్మార్గం అని విమర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పోసాని కృష్ణమురళికి కనీసం ముందులు వేసుకోవడానికి అవకాశం ఇవ్వకుండా బందువుల వున్న సమయంలో అవమానకరంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో కక్ష రాజకీయాలు మంచివికావని, భావితరాలకు మీరు ఇచ్చే మెసేజ్ ఇదేనా అన్నారు. రాజకీయాలనుంచి దూరంగా వెళ్తున్నాని పోసాని ఎప్పుడో ప్రకటించారని అయినా ఆయనపై దుర్మార్గంగా కేసులు పెట్టారని, కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒకరు గీత గీస్తే మరొకరు దాని పక్కన పెద్ద గీత గీస్తే, ఇంకొకరు ఇంకొంచెం పెద్ద గీతగీస్తారని దానికి అంతం ఎప్పుడూ అన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని లేనిపక్షంలో ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కరీముల్లా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు శారద రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్, వైజయంతి, కొత్తపల్లి మహేష్ బాబు, మాజీ సైనికుడు చిపిల్లి మల్లికార్జున రెడ్డి, నాగమణి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అపర్ణ యువ నాయకులు గుండ్లూరు అమీన్ పీర్, యసీన్, మూడవ వార్డ్ నూర్, అబ్దుల్లా, సాదిక్ జబీయూల్లా తదితరులు పాల్గొన్నారు.

# పోసాని కృష్ణమురళి అరెస్ట్ హేయమైన చర్య

## కామిరెడ్డి నాని



దెందులూరు. ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ఎఫ్ డి సి మాజీ చైర్మన్ సీనియర్ వైఎస్ఆర్సిపి నేత కోసాని కృష్ణమురళి అరెస్ట్ ఓటమి ప్రభుత్వం వేదిన్ పేనని వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా యువజన భాగమ అధ్యక్షులు కామ్రేడ్ నాని అన్నారు. గురువారం శ్రీరామవరంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా అరెస్టు చేసిన రోజు డేటు తో కాపీ ఇస్తారని ఓటమి ప్రభుత్వం ఎంత కక్ష ధోరణి వేధింపులేకపోతే ఒకరోజు తర్వాత డేటు వేసి ముందు రోజు అది కూడా రాత్రి అరెస్టు చేయడం గనుక అంత రివ్యూ అని ప్రశ్నించారు. కూటమి పెద్దలను రాజకీయంగా విమర్శిస్తే అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేయడం తప్ప ఓటమి ప్రభుత్వం చేసింది ఏముందన్నారు ఎన్నికల ముందు అన్ని ప్రాంతాల్లో అమలు కాని హామీలు ఇచ్చి సూపర్ సి క్స్ అని ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు రాష్ట్ర ప్రజలందరూ కూటమి పెద్దలు వ్యవహార శైలి నిశితంగా గమనిస్తున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని పోసాని కృష్ణ మురళి బహిరంగంగా ప్రకటించినప్పటికీ ఆయన్ను అరెస్ట్ చేయడం హేయమైన చర్యని అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకుల పై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తే వైఎస్ఆర్సిపి పార్టీని నాయకులను వారికున్న అభిమానాన్ని ప్రజల నుంచి వేరు చేయలేరని కామిరెడ్డి నానిఆ న్నారు.

# హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి




గుంటూరు. ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అడవి తక్కెళ్ళపాడులో సాంఘిక సంక్షేమ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ బాలుర వసతి గృహమునందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో (సత్తనపల్లి) షేప్ (నోట్ బుక్స్ ,పేన్స్) కంపెనీ ఆంధ్రప్రదేశ్ సేల్స్ మేనేజర్ యు. యు. కె రాజు మోన్ టెక్స్ (పెన్స్ )కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విజయ్ భాస్కర్ సహకారంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ. కార్యక్రమానికి ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కుగ్లర్ మెమోరియల్ ఫిజియోథెరపీ కాలేజీ (గుంటూరు) కస్పాండెంట్ కర్ర హానోక్ బెంజిమెన్ విచ్చేసిన మాట్లాడుతూ విజయాలను సాధించిన ప్రతి ఒక్కరు సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం వలనే సాధ్యమైందని కావున సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి మార్కులు క్రమశిక్షణ కలిగి మంచి ఆలోచన విధానంతో ఉంటూ ఇంటర్మీడియట్ దశను దాటిన వారే జీవితంలో మంచి భవిష్యత్తును అందుకోగలరని తెలిపారు. స్కాలర్స్ ఆర్. ఆర్. బి కోచింగ్లి డైరెక్టర్ టి ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ఏ విద్యార్థి ప్రగతికైనా సమర్థవనరు విద్య అని ప్రతి విద్యార్థి ని వ్యక్తిని సమర్థ ప్రగతిశీల వనరుగా తీర్చిదిద్దేది కేవలం చదువులి మాత్రమే అని అన్నారు .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ కొండారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐఐటి నీట్ అకాడమీ డైరెక్టర్ ఆనంద్ బాబు హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు శ్రీలక్ష్మి , ప్రేమ్ కుమార్ ఉపాధ్యాయులు నాగభూషణం విశ్వేశ్వరరావు విద్యార్థులు లు పాల్గొన్నారు.

# ఏ ఎల్ పురం నీల కంటేశ్వర స్వామి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం

గొలుగొండ- ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామ స్వయంబు శ్రీ రాజరాజేశ్వరి నిలకంటేశ్వరస్వామి వారి ఆలయం నందుమాజి జడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల సహాయ సహకారాలతో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు అప్పలరాజు, బన్నీకుల ప్రసాదు, వంగ నాగేశ్వరరావు, ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.